విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

మంగళవారం, ఏప్రిల్ 01 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 171


## హైదరాబాద్ లో ‘వాన్‌గార్డ్’

# గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్



**హైదరాబాద్:** హైదరాబాద్ ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ‘వాన్‌గార్డ్’ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం నేడు సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. ఈ సంస్థ సీఈఓ సలీం రాంజీ , ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్ , చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్ , జీసీసీ %-% వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు వాన్‌గార్డ్ తెలిపింది. రాబోయే 4 సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు సేవలు అంది స్తోంది. హైదరాబాద్ లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్? హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు వాన్‌గార్డ్ ముందుకు రావటం సంతోషకరమైన పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అనాన్రు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుప రుస్తుందని వివరించారు. జీసీసీ నెలకొల్పడానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామని తెలిపారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## ఫిలిప్పీన్స్ కు మన తెలంగాణ బియ్యం..

### ప్రారంభం ఎక్కడి నుంచో తెలుసా



**హైదరాబాద్** :తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ మేరకు ఫిలిప్పీన్స్ దేశానికి 8 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు గతంలో ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం ఎగుమతి చేసే నౌకను కాకినాడ పోర్టులో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రైతాంగంలో ఇదో కీలక ఘట్టం అని మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో బియ్యం ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతోందని.. రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చిన తర్వాత మిగిలిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వెల్లడించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. అందుకు ఇక్కడి మట్టి, వాతావరణ పరిస్థితులే కారణమని తెలిపారు. గత ప్రభుత్వాలు ఇలాంటి ఎగుమతులు చేయలేదని తెలిపారు. ఫిలిప్పీన్స్‌తో పాటు ఇతర దేశాలతో కూడా రైస్ ఎగుమతులపై సంప్రదింపులు జరుగుతున్నాయని వివరించారు. తెలంగాణ రైతులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను రాష్ట్రంలో మెరుగుపరుస్తామన్నారు మంత్రి ఉత్తమ్. మరోవైపు రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరిన్ని దేశాలకు తెలంగాణ బియ్యం ఎగుమతుల అవకాశాలపై చర్చలు కొనసాగుతున్నాయని.. రైతులకు మంచి ధర అందించేందుకు, పత్తి, గోధుమ వంటి ఇతర పంటల ఎగుమతులపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు.

## స్థానిక ఎన్నికలపై ఫోకస్..

### బీజేపీ టార్గెట్ ఫిక్స్



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరో పించారు. (సోమవారం) హైదరా బాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమా వేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మె ల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరఫున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరఫున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు.

## ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా?

# హెచ్‌సీయూ ఘటనపై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూములను రక్షించేందుకు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జ్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా అంటూ రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు అమ్ముకుంటే రాష్ట్రాన్ని పాలించలేరా : బండి సంజయ్‌అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా ఇదేం పద్ధతి భూములు అమ్ముకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా అంటూ బండి సంజయ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా ఇదేం పాలన అంత మాత్రాన మీరెందుకు...కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా”అంటూ మండిపడ్డారు. నిన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీ చూసి బాధపడని వాళ్లు లేరన్నారు. ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు తిరిగాయని ఆయన పేర్కొన్నారు . కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఏదో గొప్ప పనిచేశామని అనుకుంటున్నారు అని మండిపడ్డారు. ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే రూముల్లో దూరి కొడతారా రాత్రివేళ ఇష్టమొచ్చినట్లు కొట్టి అరాచక పాలన చేస్తారాభూములను అమ్మి పాలించడానికి మీరెందుకులాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తం ఘటనపై విచారణ జరపాలన్నారు. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది అని ప్రశ్నించారు. అసలు వర్సిటీ భూములు అమ్మాల్సిన కర్మ ఏంది? అమ్మడానికి మీరెవరు అభివృద్ధి పేరుతో భూములను అమ్మి పాలించడానికి మీరెందుకు అని ప్రశ్నించారు. అప్పులు తెచ్చి, భూములు అమ్మి, ప్రజల ఆస్తులను అమ్ముతామని ఎన్నికలకు ముందే ఎందుకు చెప్పలేదు అని ప్రశ్నించారు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం

# గడువు పొడగింపు



**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా

### బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**హన్మకొండ జిల్లా** :ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు దాదాపు పది లక్షల మంది జనాభాను సమీకరించాలని ప్లాన్ చేస్తున్నారు .

## వరంగల్ ఈద్గాలు మసీదులో

# రంజాన్ సందడి..



**వరంగల్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరి ంచుకొని వివిధ ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదులనుప్రార్థనల కోసం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల్లో గల ఈద్గాల వద్ద ప్రార్థనల కోసం చేసిన ఏర్పాట్లను పోలీసులు, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు. ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని నాయకులు, అధికారులు కోరారు. అలాగే ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో వరంగల్ ఈద్గాలు మసీదులో రంజాన్ సందడి నెలకొంది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లోనూ మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి. ఉపవాసాలు, దానధర్మాలు, ప్రత్యేక నమాజ్‌లు, ఆరాధనలతో రంజాన్ మాసం ముగిసింది. తనపట్ల భక్తిని, నమ్మకాన్ని మరింత పటిష్టపరచుకొనే అవకాశాన్ని విశ్వాసులకు అల్లాహ్ అనుగ్రహించాడు.

## చంద్రబాబు పాలనపై విరక్తి వచ్చింది..

# టీడీపీ అభిమాని ఆవేదన



**అమరావతి:** ఏపీ రాజకీయాల్లో ఇసుక హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఎన్నికల సమయంలో ఇసుకను ఫ్రీగా అందిస్తామని కూటమి నేతలు ప్రకటించారు. ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంతో ఇసుకను ఫ్రీగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబు ఆర్భాటంగా ప్రకటించారు. టీడీపీ నేతలు ఈ కార్యక్రమాన్ని పెద్ద పండుగలా నిర్వహించారు. అయితే తర్వాత కానీ అసలు విషయం బోధపడలేదు. ఇసుక ఫ్రీనే కానీ ఆ ఇసుకను లబ్ధిదారుడు ఇంటికి తీసుకువెళ్లడానికి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. దీనిపై వైసీపీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇసుక తమ ప్రభుత్వంలోనే చౌకగా దొరికిందని, ఇప్పుడు ఒక టన్నుకు రూ.1300 రూపాయిలు వసూలు చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇసుక ఫ్రీ విధానంపై కూటమి నేతలు ఎంత కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ , ఇసుక ఉచితంగా దొరకడం లేదనేది అక్షర సత్యం. దీనిపై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా ఓ టీడీపీ అభిమాని వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఏపీలో ఇసుక ఫ్రీ అనేది రాష్ట్రంలో ఎక్కడా లేదని, లోకల్ నాయకులు ఇసుకు పేరుతో డబ్బులు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను పక్కా టీడీపీ అభిమాని అని, ఓటు కూడా టీడీపీకే వేశానని అతను చెప్పుకొచ్చాడు.

# రాజీవ్ యువ కిరణాలునలలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి



**సిద్దిపేట జిల్లా సిద్దిపేట (అక్షర గెలుపు):** స్థానిక సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పరచుకోవడం జరిగింది. టి ఎస్ డి జె ఎస్ సి గౌరవ అధ్యక్షులు దండు శంకర్ గౌరవ సలహాదారులు శ్రీశైలం గౌడ్ అధ్యక్షులు చిట్యాల సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ కిరణాలునలలో భాగంగాకానీ పెన్షన్ ఇంతవరకు పంపిణీ కాలేదని వాపోయారు. దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. దివ్యాంగులకు ఈ పథకం అమలు పరచడంలో ప్రత్యేక చొరవ తీసుకొనితగిన న్యాయం వలన ఎంతో మేలు జరుగుతుందని వారికి ఏ వ్యాపారం చేసుకోవాలనుకున్న వారి ఇష్టానికి తగ్గట్టుగా షాపు లు పెట్టుకొని జీవన ఉపాధి పొందుతారని అన్నారు. దివ్యాంగుల పెన్షన్ ను సహకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. నెల గడిచిపోయినా కానీ పెన్షన్ ఇంతవరకు పంపిణీ కాలేదని వాపోయారు. దివ్యాంగులు బ్రతుకుతున్నారంటే ప్రస్తుతానికి పెన్షన్ ఒక ఆధారం అని దాని కారణంగానే స్థానం ఉందని అన్నారు. అది లేకపోతే ఇంట్లో అన్నానికి దూరమై తనువు చాలించడం తప్ప ఇంకేమి చేయలేమని అన్నారు. ప్రతినెల 1 నుండి 5 వరకు పెన్షన్ మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ దివ్యాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య కోశాధికారి బాబు, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలమణి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కన్వీనర్ జింక యాదగిరి, కార్యవర్గ సభ్యులు ముక్కపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు..

# మతసామరస్యానికి వేదిక 'కొత్తగూడెం నియోజకవర్గం'

**బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతినెలకొంటుందివక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాంరాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదుమోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదంకొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావురంజాన్ ప్రత్యేక ప్రార్థనలల్లో పాల్గొని శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**





**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 31.** కొత్తగూడెం అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకాత్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యాంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

**నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదువేలం వేస్తున్న భూములలో జేసీబీలను, బుల్డోజర్లను వెనక్కి పంపాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు డిమాండ్.**




**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 31.** కొత్తగూడెం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హెచ్ సి యు లో విద్యార్థుల అరెస్టులను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కర్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు.ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అత్యంత దురుత్సాహకరమైన రీతిలో వ్యవహ రించి వాఖ్యలు చేశారు. ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివే యాలనే పేరుతో జీవవైవిధ్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారీగే ట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయ్‌దుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది అత్యంత అవమానకరమైన ఘటన. ప్రజాస్వామ్యాన్ని కాపా డుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమంత్రిని కలసి సమస్యలు చెప్పుకోవచ్చని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బంధాన్ని ప్రయోగిస్తూ పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండి స్తున్నాము. ఈచర్యలు చేయట మంటేనే ప్రజాస్వామ్యం లేకుండా రేవంత్ రెడ్డి వ్యవ హరిస్తున్నట్లు అనిపిస్తుంది. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించాలి. జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి ఖాళీ చేయించాలి. హెచ్‌సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని డిమాండ్ చేస్తున్నాము. తక్షణమే అరెస్టు చేసిన విద్యా ర్థులను బేషరతుగా విడిదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడి స్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఈ ఘట నలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామి కవాదులు, మే ధావులు, విద్యార్థులు ఖం డించాలని కోరుతు న్నా ము ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్థానిక ఎస్ఎఫ్ఐ నాయ కులు ఉదయ్, తనుజ్, బాలకృష్ణ, వేణు, దిలీప్, వంశీ, రవి, సుమ ంత్ తదితరులు పాల్గొన్నారు.ధన్యవాదమునలతోజి భారత విద్యార్థిఫెడరేషన్(ఎ స్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి





**మెదక్ మర్చి 31 మెదక్ టూ డే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లోని ఈద్గా వద్ద మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి,అకిరెడ్డి కృష్ణారెడ్డి,మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ లు పాల్గొని ముస్లిం మతం పెద్దలకు, సోదరులకు రంజాన్ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు సర్దార్ మమ్మ హుస్సేన్, శంషుద్దీన్, మహ్మద్ అలీ, కురనోద్దిన్ యూసుఫ్ లు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి, శేరి. సుభాష్ రెడ్డి లు మాట్లాడుతూ రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని అన్నారు.మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. అన్ని మతాల ప్రజలలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్, పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కొ కన్వీర్ కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, ఫజిల్, మధు, మోహన్, నాగేందర్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ మెదక్ పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే పవిత్ర ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం పూర్తిచేసుకోవడం విశేషంమెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ మర్చి 31 మెదక్ టూ డే ప్రతినిధి** మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకోని మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్ లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు పూలగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు.మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్ లోని ఈద్గాల వద్ద ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రంగా నలపై రోజుల పాటు ఉపవాస దీక్షలతో ఉంటూ రంజాన్ మాసం ను పూర్తిచేసుకోవడం విశేషం అని ఆయన అన్నారు. అనంతరం ముస్లీం మత పెద్దలకు, కార్యకర్తలకు, నాయకులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరునార్తి రమణ, బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర రాజలింగం, బట్టి జగపతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, సమీ, లక్ష్మీనారాయణ గౌడ్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, తాహేర్, అంజద్, మైసన్, రిజ్వాన్, బాని, డిజె రితీష్, మున్నా, శివరామక్రిష్ణ, శ్రీను లతో పాటు ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఇందిరా కాలనీ ఈద్గా వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వనమా



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సేమియా పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 31.** పాల్వంచ మాజీ మంత్రి వనమా వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, కిలారు నాగేశ్వ రరావు, పాల్వంచ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్, కాల్వ ప్రకాష్, పాల్వంచ బి ఆర్ ఎస్ రూరల్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, కొత్వాల సత్యనారాయణ, బేతంశెట్టి విజయ్, తెలంగాణ సురేష్, కుంపటి శివ, శీలం సమ్మయ్య గౌడ్, నారకట్ల రాజశేఖర్, భూక్య వీరన్న, కటారి చంద్రశేఖర్, బొల్లోరిగూడెం హర్షవర్ధన్, చందు నాయక్, నవభారత్ ఆనంద్,తెలంగాణ గిరి తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి భక్తి భావానికి ప్రతీక రంజాన్

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదగొని చక్రధర్ గౌడ్**



**సిద్దిపేట జిల్లా** మత సామరస్యానికి భక్తి భావానికి ప్రతీక రంజాన్ అని ఫార్మర్స్ ఫస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదగొని చక్రధర్ గౌడ్ అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యాక్షుడు మహ్మద్ సోయల్ నివాసంకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రంజాన్ పండగ మతాలకు అతీతంగా సోదర భావంతో నిర్వహించుకునే పండుగ అన్నారు. సిద్దిపేట ప్రాంతం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్గం శ్రీకాంత్, గ్యాదరి శివ, గోనెపల్లి శివప్రసాద్, మిట్టపల్లి రంజిత్, పర్మరాములు, మంగళారపు సాయి, అనంద్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్**



**మెదక్ మార్చి 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ( ఏప్రిల్ 01 వ తేది నుండి 30 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## రాఘవేంద్ర నర్సింగ్ హెూమ్ లో వైద్యం వికటించి వ్యక్తి మృతి



- ఆసుపత్రిలో డెడ్ బాడీ ఉంచి - న్యాయం చేయాలంటూ కుటింబికుల ఆందోళన ..



**తూప్రాన్, మార్చి 31, మెదక్ టుడే న్యూస్.** తూప్రాన్ లోని శ్రీ రాఘవేంద్ర నర్సింగ్ హెూమ్ లో వైద్యం వికటించి శివంపేట్ గ్రామానికి చెందిన చిప్ప యాదగిరి 45 మృతి చెందాడు. కుటింబికుల వివరాల ప్రకారం .. యాదగిరి కి కడుపునొప్పి రావడంతో శనివారం రాత్రి తూప్రాన్ లోని శ్రీ రాఘవేంద్ర నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. హాస్పిటల్ లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో డాక్టర్ ఇచ్చిన సలహా మేరకు అక్కడ అందుబాటులో ఉన్న కాంపౌండర్ ఇచ్చిన మందుల వల్ల యాదగిరి కి వైద్యం వికటించి కడుపు ఉబ్బి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యాదగిరి మృతదేహాన్నీ శ్రీ రాఘవేంద్ర నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో సుమారు 3 గంటలు ఉంచి న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యం తో నిండు ప్రాణం పోయిందని న్యాయం చేయా లని వేడుకున్నారు. సంఘటన స్థలానికి చేరుక ున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# ఒడిదుడుకులు..ఎదుర్కొనేలా





**రంజాన్ మాసం ప్రత్యేకం**

**పాపన్నపేట,మార్చి,31, మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండల వ్యాప్తంగా సోమవారం ఈద్గా,మసీద్ ల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు..పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టారు.జీవితంలో ఒడిదుడ ుకులను ఎదుర్కొనేలా ఈ రంజాన్ మాసం ఉపయోగపడుతుందన్నార ు.మరణి ంచిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద కు వెళ్లి నివాళులు అర్పించారు.ముస్లిం సోదరులు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ను వ్యతిరేకించారు.నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసం దర్భంగా మత గురువు జాఫర్,పాపన్నపే ట మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్,ముస్లిం సోదం ులు హాఫిజ్, నిజామ్, ఖుర్షిద్, ఖలీమ్, అబేద్, మన్సుర్, షఫీయోద్దీన్, సమీర్,సద్దామ్, చోటు, హైమద్,తాజ్,సాబేర్,ఖాజాతదితరులుఉన్నారు.

# యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేసే దిశగా ముందుకు పోతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.





**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం మర్చి 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని మీసేవ సెంటర్లో రాజీవ్ యువ వికాసం పోర్టల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. స్వయంగా దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానాన్ని నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఇప్పటివరకు హవేలీ ఘనపూర్ మండలంలో 68 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి యువకులు వెబ్సైట్ అధికారిక ఆన్లైన్ దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ, మున్సిపల్ పరిధిలో. మున్సిపల్ కమిషనర్ కు అందచేయాలని తెలిపారు. జిల్లాకు చెంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు ఫోన్ నెంబర్, ఫొటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు తేదీ 5.04.2025 వరకు ఉందని అన్నారు. కలెక్టర్ మీసేవ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ పండుగ



**పాపన్నపేట,మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న పేటలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసలు ఉన్నామని,చెడుకు దూరంగా ఉంటూ,అల్లాహ్ కు ప్రార్థన చేసామన్నారు .జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనేలా ఈ రంజాన్ మాసం ఉపయోగపడుతుందని వారు తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తులని పరిరక్షించాలని అన్నారు. పేటలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భారతదేశంలో ముస్లిం సోదరులు కూడా ఒక భాగమని,రాజకీయ పార్టీలు ఈ విషయం లో తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈసందర్భంగా మత గురువు జాఫర్, పాపన్నపేట మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, ముస్లిం సోదరులు హాఫిజ్,నిజామ్,ఖుర్షిద్, ఖలీమ్,మన్సుర్,షఫీయొద్దీన్,సమీర్,సద్దాం హుస్సేన్,చోటు,హైమద్, తాజ్,సాబేర్,ఖాజా తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.





**మెదక్ మార్చి 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎల్డిఎం నరసింహమూర్తి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**తూప్రాన్, మార్చి 31, మెదక్ టుడే న్యూస్.** కుటుంబ కలహాలతో వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్ లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం తూప్రాన్ కు చెందిన దాసరి యాదగిరి , దాసరి ప్రవీణ భార్య భర్తల మధ్య వ్యవసాయ పొలం విషయంలో గొడవ పడి దాసరి యాదగిరి తేదీ 30 న సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్ళిపోయి స్థానిక మ్యాడక చెరువులో దూకి దాసరి యాదగిరి 47 ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాదగిరి కుటుంబ సభ్యులు వెతుకుతున్న క్రమంలో చెరువులో మృతదేహం లభ్యమైంది. మృతుడు యాదగిరి భార్య , ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉ న్నారు. భార్య ఫిర్యాదు మేరకు తూప్రాన్ ఎస్. ఐ శివానందం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# “రైట్ టు సైట్” మన నిత్య నినాదం కావాలి !

(01 -07 ఏప్రిల్ “అంధత్వ నివారణ వారోత్సవాలు” సందర్భంగా) పంచేంద్రియాల్లోకి నేత్రాలు ప్రధానమైనవి మనకు తెలుసు. చూపు మందగిస్తే బతుకు చీకటిమయం అవుతుంది. చూపు కలిగిన వారికి దృష్టి ప్రాధాన్యం పెద్దగా అర్థం కాదు. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు దృష్టి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 10 మిలియన్లకు పైగా భారతీయులు కూడా ఉండడం విచారకరం. రాజస్థాన్, ఎంపీ రాష్ట్రాల్లో అంధత్వ సమస్య ఎక్కువగా ఉన్నది. అంధత్వ నివారణకు తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు నేత్ర సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01 - 07 ఏప్రిల్ వరకు దేశవ్యాప్తంగా “అంధత్వ నివారణ వారోత్సవాలు (ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వీక్)” నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అంధత్వ నివారణ, అంధ పాఠశాలల నిర్వహణ, హక్కుల పరిరక్షణ, నేత్రదాన ఉద్యమాలు, అంధులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పన లాంటి చర్యలు తీసుకోవడం నేటి ప్రభుత్వాల, పౌర సమాజ కనీస బాధ్యత అని తెలపడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. రైట్ టు సైట్ మన నినాదం కావాలి: నేత్ర ఆరోగ్య ప్రాధాన్యతను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 08 అక్టోబర్ రోజున “ప్రపంచ దృష్టి దినం”, మార్చి 07 నుంచి 13 వరకు “ప్రపంచ గ్లకోమా వారం”, అక్టోబర్ నెలను “అంధత్వ అవగాహన మాసం”గా పాటించడం జరుగుతున్నది. అంధత్వం మూడు రకాలుగా కనిపిస్తుంది. వీటిలో ట్రకోమా, కాటరాక్ట్, విటమిన్-ఏ లోపం కారణాలతో అంధత్వ సమస్య ఉత్పన్నం అవుతున్నది. డబ్ల్యూహెచ్ఓ చేపట్టిన “రైట్ టు సైట్ (దృష్టి హక్కు)” నినాదంతో అంధత్వ నివారణ చర్యలు కొనసాగుతున్నాయి. విటమిన్-ఏ లోపం కారణంగా వచ్చే అంధత్వం నివారించదగినదని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలి. నేత్ర ఆరోగ్య పరిరక్షణ, నేత్ర రుగ్మతల చికిత్స, దృష్టి దోషం ఉన్న మేధావుల విజయగాథలు, నేత్ర ఈరోగ్య పరిరక్షణ పరిశోధనలు, స్వచ్ఛంద సంస్థల సహకారం లాంటి అంశాల్లో శ్రద్ధ వహించడం వల్ల సత్ఫలితాలు కనిపిస్తాయని తెలుసుకోవాలి. గ్లకోమా, కంటి శుక్లాలు, కండ్ల కలకలకు వైద్యం సకాలంలో అందితే అంధత్వం రాకుండా కాపాడుకోవచ్చు. అంధత్వ కారణాలు, నివారణ చర్యలు: కంప్యూటర్, ల్యాబ్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్ లాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను గంటల తరబడి వాడడంతో నేత్ర సమస్యలు ఉత్పన్నమవుతాయి. అంధత్వ సమస్యలు 80 శాతం వరకు నివారించదగినవే. వయస్సు 50 ఏండ్లు దాటిన వారికి నేత్ర సమస్యలు అధికంగా కనిపిస్తాయి. నేత్ర గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, కంటి గాయాలకు సత్వరమే చికిత్స తీసుకోవడం, తరుచుగా నేత్ర పరీక్షలు చేయించుకోవడం, విటమిన్ ఏ కలిగిన పోషకాహారం తీసుకోవడం, కాటరాక్ట్ చికిత్సలు చేయించుకోవడం, నేత్రాలను కళ్ల అద్దాలతో పరిరక్షించుకోవడం, నేత్ర శుభ్రతను పాటించడం, ముందస్తు లాంటి చర్యలు, పొగాకు వంటి దురలవాట్లకు దూరంగా మరణానంతరం నేత్ర దానం చేయడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. మనం మరణించిన తర్వాత కూడా నేత్ర దానంతో మరో జన్మకు అర్థాన్ని, దృష్టిని ఇవ్వవచ్చు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం. కంటి చూపు లేని జీవితం చీకటిమయం. చూపును పరిరక్షించుకోవడం మన చేతుల్లోనే ఉన్నది. తగు జాగ్రత్తలు పాటిస్తే జీవితం రంగుల హరివిల్లు అవుతుంది. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సీసీ కెమెరాలు ప్రారంభించిన డిఎస్పీ వెంకట్ రెడ్డి



**తూప్రాన్, మార్చి 31, మెదక్ టుడే న్యూస్.** మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఐటీసీ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన 240,000 రూ. విలువైన సీసీ కెమెరాలను డి.ఎస్.పి సోమ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారి 44 పై రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి బాధితులకు న్యాయం చేయడానికి వీలుంటుందన్నారు. కార్యక్రమంలో సీఐ రంగా కృష్ణ, ఎస్సై సుభాష్ గౌడ్, కంపెనీ హెచ్.ఆర్ సూర్య భగవాన్ పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రపంచం ప్రతి క్షణం ఫూల్స్ అవుతూనే ఉన్నాం !

(01 ఏప్రిల్ “ఏప్రిల్ ఫూల్స్ డే” సందర్భంగా)“తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోలికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది”. ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా ! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేయినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే. నేటి డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుడు నిత్యం ఫూల్ అవుతూనే ఉన్నాడు. ఒకటి కొంటే వంద ఉచితం అంటూ ఊదరగొట్టడం, అందమైన అబద్ధాల ప్రకటనలతో మోసాలు చేయడం, మా రుద్రాక్షలు కొంటే మీకు అదృష్ట దేవత అంటువ్యాధి వలె సోకుతుందంటూ పలు విధాలుగా మనం వినియోగదారులుగా నిత్యం సత్యంగా ఫూల్ అవుతూనే ఉన్నాం. చిలిపి సరదాల నెలవు ఆల్ ఫూల్స్ డే : అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున “ఏప్రిల్ ఫూల్స్ డే” లేదా “ఆల్ ఫూల్స్ డే” నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలం పాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం, చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపు వార్తలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం “ఆల్ ఫూల్స్ డే”కు మాత్రమే సొంతం. ఏప్రిల్ ఫూల్ దినం చారిత్రక నేపథ్యం: చారిత్రక నేపథ్యాలను తవ్వి చూస్తే ఏప్రిల్ ఫూల్స్ డే జననం 1582కు చెందుతుంది. ఫ్రాన్స్‌లో 01 ఏప్రిల్ రోజున ప్రారంభం అయ్యే జూలియన్ క్యాలెండర్ నుంచి 01 జనవరిన ప్రారంభమయ్యే గ్రిగోరియన్ క్యాలండర్‌కు మారిన సందర్భంలో ప్రజల కొంత అసౌకర్యానికి లోనుకావడం, ఈ మార్పును అర్థం చేసుకోలేదని వారిని ఏప్రిల్ ఫూల్‌గా గేలి చేయడం ఆచారంగా మారి, కాల క్రమంలో అన్ని దేశాలకు విస్తరించడంతో ఏప్రిల్ ఫూల్ డే బహుళ ప్రచారంలోకి వచ్చింది. మరో వివరణ ప్రకారం హిలారీ అనే పురాతన రోమ్ పండుగలో రుతువులు మారుతూ వాతావరణ మార్పులు అసంబద్ధంగా ఉండడంతో ఏప్రిల్ ఫూల్ అంటూ ఒకరినొకరు ఆట పట్టించుకోవడం జరిగేదని కూడా తెలుపబడింది. బైబిల్ ఆచారం ప్రకారం ‘నోహ్’ అనే పాత్ర తొలి ఏప్రిల్ ఫూల్ అయ్యాడని తెలుపుతున్నది. వ్యాపార సామ్రాజ్యాలు, క్రీడలు, రెస్టారెంట్లు లాంటి అనేక స్థలాల్లో కూడా 01 ఏప్రిల్ రోజున ఆల్ ఫూల్స్ డేను సరదాగా ప్రదర్శించడం జరుగుతూ వస్తున్నది. హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్తవ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది. నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మన వల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం. దైనందిన వేగవంతమైన జీవన విధానం లోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసంగా గడుపుదాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మర్చి 31 మెదక్ టూ డే న్యూస్ ప్రతీనిది** పాపన్నపేటమండలంలోని దౌలపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి తండ్రి డాక్టర్. రాజా శ్రీధర్ రెడ్డి ఆదివారం మరణించడం జరిగింది. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సోమవారం దౌలపూర్ గ్రామానికి చేరుకొని శ్రీకాంత్ రెడ్డి ని పరామర్శించారు. రాజా శ్రీధర్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమన్నారు. శ్రీకాంత్ రెడ్డి కి మనోధర్యాన్ని తెలిపారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ త్యార్ల. రమేష్ సతీమణి త్యార్ల. సుజాత ప్రమాదవశాత్తు నిన్న మరణించడం జరిగింది, త్యార్ల. రమేష్ ని పరమర్శించారు. వారికి మనో ధైర్యాన్ని తెలిపారు. వీరి వెంట మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు. గడీల శ్రీనివాసరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, గురుమూర్తి గౌడ్. లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నవీన్ గౌడ్, శ్రీనాథ్ రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వడ్ల.కుబేర్, నాయకులు సొంగ. దుర్గయ్య,చావా బాపారావు, కొత్త వెంకటేశం, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, మెదక్ పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, మరియు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# రాజన్న ఆలయంలో స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం





**వేములవాడ.** తెలంగాణ రాష్ట్రంలోప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజేశ్వర స్వామి ఆలయం లో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. తమ కోరిన కోరికలు నెరవేరాలని స్వామికి ఎంతో ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించారు. ఉదయమే ఆలయ ప్రధాన అర్చకులు నెమలికుండా ఉమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు, అనువంశికర్చకులు స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహి ంచారు. తెల్లవారుజామునుండే పవిత్రమైన ధర్మగుం డంలో భక్తులు స్నాన ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ కట్ట, ప్రసాదం కౌంటర్లలో భక్తుల రద్దీ కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. దాదాపు 30 వేల పైగా భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు..

# ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడు మృతి





**పాపన్నపేట,మార్చి,31,మెదక్ టుడే న్యూస్:** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది రెండో వంతెన వద్ద సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం అమీరా బాద్ కు చెందిన సిర్గోయి రాజు (26) ప్రైవేట్ దర్శనం కోసం స్నేహితులతో కలిసి ఏడుపా యల ఆల యానికి సోమవారం వచ్చాడు .స్నానం చేసే ందుకు ఆలయ సమీపంలోని రెండో వంతెన వద్ద నీటిలోకి దిగారు. స్నానం చేస్తూ ప్రమాదవ శాత్తు నీట మునిగి మృతి చెందాడు. పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య సురేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ

## వేగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు



**అమ్రాబాద్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఆరుగురు ఆచూకీ కోసం నిరంతరం సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సోమవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.సమన్వయంలో సహాయక చర్యలుసమీక్ష సమావేశంలో శివశంకర్ లోతేటి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తుందని ,ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తున్నరని వివరించారు. సహాయక బృందాలు, నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సొరంగంలో మట్టిని తొలగిస్తున్న రెస్క్యూ టీమ్ప్రస్తుతం టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ ను 13630 మీటర్ల నుండి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు శివశంకర్ తెలిపారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్య లో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమని, వారి యొక్క స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వంలోనే ముస్లింలకు సంక్షేమ ఫలాలు.. మంత్రి కొండా సురేఖ



**కరీమాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లింలకు, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడం జరిగిందని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణితో కలిసి పాల్గొన్నారు. ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. వచ్చే రంజాన్ నాటికి ఈద్గాలు కబరస్థాన్ దర్గాలు కార్పొరేషన్ ఆధ్వర్యంలో మౌలిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మంత్రి కొండ సురేఖ మురళీధర్ తెలిపారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కార్పొరేటర్, సోమిశెట్టి ప్రవీణ్, ఈద్గా అధ్యక్షుడు ఎంఏ జబ్బార్, ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఎండి ముగ్ధం, ఎండి హసన్ అలీ బేగ్, ఎండి అంజాద్ దస్తగిరి, సర్వర్, షబ్బీర్, సాహిం, సిద్ధిక్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొనగా ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు, ఏర్పాటు చేయగా మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు సురేష్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక నల్లగొండ.. మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ :** నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ ప్రార్థనలు జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివన్నారు. హిందూ, ముస్లింలు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి 25 ఏళ్లుగా కృషినల్గొండ పట్టణంలోని దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి తాను గత 25సంవత్సరాల నుండి కృషి చేస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఇటీవల నల్గొండలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40, 50వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు, ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని, పెద్దవారు, ముసలివారు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు 100 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని తెలిపారు.టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, రూ.500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరుగుతున్న హెచ్ ఎస్ డీడీ కేసులు



**హైదరాబాద్:**తెలుగు జంటల్లో అంతకంతకూ పెరుగుతున్న ఒక సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఇద్దరికి ఉద్యోగం.. డబ్బులకు ఇబ్బంది లేనప్పటికీ వారిలో ఒక లోటు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. అదే సంసార సౌఖ్యం. అంతకంతకూ పెరుగుతున్న యాంత్రికత శృంగారం మీద ఆసక్తిని తగ్గించేస్తున్నాయి. వినేందుకు సిత్రంగా అనిపించినా ఇది నిజం. కెరీర్ పరుగు పందెంతో వెనుకా ముందు చూసుకోకుండా పరుగులు తీస్తున్న యువ జంటలు.. తమ మధ్య బంధాన్ని మరింత గాఢంగా పెనవేసుకునే శృంగారం విషయంలో మాత్రం అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు.తనివితీరా సంసార సుఖాన్ని అనుభవించకుండానే పిల్లలు పుట్టటం లేదంటూ సంతాన సాఫల్య కేంద్రాల చుట్టూ తిరుగుతున్న జంటలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. లేచామా.. తిన్నామా.. పడుకున్నామా.. పని చేసుకున్నామా.. ఇంటికి వచ్చామా.. మధ్యలో ఏ మాత్రం గ్యాప్ దొరికినా సోషల్ మీడియా ప్రపంచంలో విహరించటమే తప్పించి.. భాగస్వామితో కులాశా కబుర్లు.. చతుర్లు.. సరదా చేష్టలకు తావివ్వకుండా ఎవరి స్పేస్ లో వారు ఉండేస్తున్న పరిస్థితి.సంసారం చక్కగా చేయకుండా పిల్లలు పుట్టాలనుకునే జంటలు ఎక్కువ అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ సంఖ్య ఎక్కువైనట్లుగా చెబుతున్నారు. ఈ సమస్యను హెచ్ ఎస్ డీడీగా పేర్కొంటారు. మరింత వివరంగా చెప్పాలంటే.. "హైపో యాక్టివ్ సెక్సువల్ డిజైర్ డిజార్డర్ గా దీన్నిచెప్పాలి. ఈ సమస్యను సింపుల్ గా.. సూటిగా చెప్పాలంటే లైంగిక ఆసక్తి తగ్గటం.. వాంఛలు లేకపోవటమే. గతంలోనూ ఈ సమస్య ఉన్నప్పటికి ఇటీవల కాలంలో ఈ కేసులు మరింత పెరిగాయి.ఇటీవల కాలంలో విడాకులు ఎక్కువగా తీసుకుంటున్న వారిలో ఇదో కారణంగా చెబుతున్నారు.గతంతో పోలిస్తే మనిషి జీవనవిధానం పూర్తిగా మారింది. కెరీర్ టార్గెట్లు.. అనారోగ్యకర అలవాట్లు జీవితంలో భాగమవుతున్నాయి. ఉద్యోగాల్లో ఒత్తిడితో ఆందోళన.. ఆత్మన్యూనత లాంటి అంశాలు లైంగిక వాంఛలు తగ్గేందుకు కారణమవుతున్నాయి.నగరాల్లో ఉన్న చాలా జంటలు తాము శృంగారంలో పాల్గొనటానికి టైం దొరక్కట్లేదని చెబుతారు. అదే.. వారి సెల్ ఫోన్ స్క్రీన్ టైం చూస్తే.. వారెంతలా దానికి బానిస అయ్యారో అర్థమవుతుంది. ఆఫీసుల్లో గడిపే సమయంతో పోలిస్తే.. బెడ్రూంలో కలిసే సమయం చాలా తగ్గిపోయింది. ఇంటికి ఆలస్యంగా రావటం.. కాసేపు మాట్లాడుకోవటం.. ఎవరి సెల్ ఫోన్లలో వారు మునిగిపోవటం లాంటివి ఎక్కువ అవుతున్నాయి.ఇటీవల కాలంలో కొత్తగా పెళ్లైన జంటలు సైతం నెలకు ఒకట్రెండుసార్లు మాత్రమే శృంగారంలో పాల్గొంటున్నట్లుగా చెబుతున్న వైనాన్ని వైద్యులు చెబుతున్నారు. మరికొందరు పిల్లలు కావాలనుకునే వారు షెడ్యూల్ వేసుకొని మరీ శృంగారం చేయటం ఎక్కువైనట్లుగా చెబుతున్నారు. భార్యతో రొమాన్సును సైతం ఒక ప్రాజెక్టు మాదిరి.. పని మాదిరి చూడటమే అసలు సమస్యగా చెప్పాలి. దీనంతటికి కారణం ఏమిటన్న ప్రశ్న వేస్తే.. పొగాకు.. అతిగా మద్యం తాగటం.. ఒబెసిటి.. ఒత్తిడి.. రాత్రిళ్లు సైతం పని చేయటం..లాంటివి చెబుతున్నారు.ఇవన్నీ సంసార జీవితం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అనారోగ్య జీవన విధానం కారణంగా వీర్యకణాలు తగ్గటమే కాదు.. లైంగిక పటుత్వం మీదా ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఇటీవల కొన్ని అధ్యయనాల ప్రకారం కనీసం 15 శాతం మంది మగవారిలో జీవితంలో ఏదో ఒక దశలో లైంగిక వాంఛలు తగ్గిపోవటం జరుగుతుందంటున్నారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. శృంగార వాంఛలకు.. గుండెజబ్బులకు లింకు ఉందంటున్నారు. అదెలానంటే.. గుండె సంబంధ జబ్బులు రావటానికి ఏడాది ముందే అంగస్తంభన సమస్యలు మొదలవుతాయని చెబుతున్నారు.గుండెలకు వెళ్లే రక్తనాళాలతో పోలిస్తే.. అంగానికి వెళ్లే రక్తనాళాల పరిమాణం చాలా తక్కువగా ఉంటుందని.. అందువల్ల అవి ముందుగా ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. అయితే.. చాలామందికి ఈ అంశాల మీద అవగాహన లేకపోవటం కనిపిస్తుందని చెబుతున్నారు. జీవనశైలిలో కాస్తంత మార్పులు చేసుకుంటే శృంగార జీవితంలో మార్పు వస్తాయని చెబుతున్నారు. ఒత్తిడిని వదిలేయటం ద్వారా చక్కటి శృంగార జీవితం ఖాయమ ంటున్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు యోగా.. వ్యాయామంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే సరిపోతుందని చెబుతున్నారు. అదే సమయంలో ఏదైనా సమస్య వస్తే గూగుల్ చేసే కన్నా.. చాలా మంచిదన్న మాట చెబుతున్నారు.

# హెచ్సీయూ భూముల రగడ.. పండుగపూట తీవ్ర ఉద్రిక్తత, విద్యార్థులు అరెస్ట్

**హైదరాబాద్:**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఆదివారం నాడు ఉగాది పండుగ రోజున వందల సంఖ్యలో పోలీసులు క్యాంపస్ లోకి ప్రవేశించి జెసిబి లతో భూములను చదును చేయడం ప్రారంభించిన క్రమంలో ఈ విషయం తెలిసిన విద్యార్థులు ఒక్కసారిగా జెసిబిలకు అడ్డు వచ్చి క్యాంపస్ భూములను ప్రైవేటుపరం చేయడానికి వీలు లేదంటూ నిరసన కొనసాగించారు.హెచ్సీయూ భూములను ప్రైవేట్ పరం చేసే ప్లాన్హెచ్ సియూ లో పోలీసుల చర్యతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోగా వందల సంఖ్యలో విద్యార్థుల అరెస్టులు కొనసాగాయి.ఆదివారం సెలవు కావడం ఉగాది పర్వదినం కావడంతో యూనివర్సిటీలోని భూములను చదును చేసి ప్రైవేట్ కి విక్రయించాలని ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలో భాగంగా పోలీసులను రంగంలోకి దింపి జెసిబి లతో చదును ప్రక్రియ ప్రారంభించింది తెలంగాణ ప్రభుత్వం. యూని వర్సిటీలోని అన్ని అంతర్గత రోడ్లపై బారికేడ్లు ఏర్పాటు చేసి యూని వర్సిటీని తమ అధీనంలోకి తీసుకొని పోలీసులు రంగంలోకి



దిగారు. ఇక ఈస్ట్ క్యాంపస్ వైపు ఎవరూ వెళ్లకుండా కట్టడి చేసి భూములను జెసిబి లతో చదును చేయడం మొదలుపెట్టిన క్రమంలో ఒక్కసారిగా విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇక పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగగా విద్యార్థుల నినాదాలతో క్యాంపస్ మారుమోగిపో యింది.కొనసాగిన పోలీసుల అరెస్ట్ లువిద్యార్థుల ఆందోళనను కట్టడి చేయడం కోసం పోలీసులు కనిపించిన వారిని కనిపించినట్టు ఈడ్చుకెళ్ళి అరెస్టు చేశారు. మాదాపూర్, కొల్లూరు, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు వారిని తరలించారు. మొత్తం 52మంది విద్యార్థులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు. అయితే ఆదివారంరోజు ఉగాది పండుగనాడు పక్కా ప్లాన్ తో హెచ్ సి యు పరిధిలో ఉన్న 400 ఎకరాల భూమిని విక్రయించడం కోసం ప్రభుత్వం భూమిని చదును చేసే పని మొదలు పట్టింది.పక్కా ప్లాన్ తో భూముల చదును యత్నంపండుగ రోజు అందునా ఆదివారం ఎవరూ ఉండరు అన్న ధీమాతో యూనివర్సిటీ ప్రధాన గేటుకు తాళం వేసి లోపల భూములను చదును చేసే ప్రయత్నం చేసింది. క్యాంపస్ లో ఉన్న వాళ్ళు బయటకు రాకుండా బయట ఉన్న వాళ్ళు క్యాంపస్లోకి రాకుండా జాగ్రత్త పడింది. ఇక క్యాంపస్ లో ఉన్న వాళ్ళు ఆందోళన చేస్తున్న క్రమంలో ఆందోళనకు పాల్పడే వారిని ఎక్కడికిక్కడ అరెస్ట్ చేసి గుట్టు చప్పుడు కాకుండా పోలీస్ స్టేషన్లకు తరలించింది.విద్యార్థుల ఆందోళనఇక ఈ ప్రభుత్వ వ్యవహార శైలి పైన విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూనివర్సిటీ భూములను ప్రైవేటుపరం చేస్తామంటే ఊరుకోమని వాళ్ళు తెగేసి చెబుతున్నారు.

# బలభద్రపురంలో కేన్సర్ కలకలం.. ఏడాదిలోనే 200 మంది..అసలేం జరుగుతోంది

**గోదావరి జిల్లా:**తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కేన్సర్ కలకలం సృష్టిస్తోంది. ఏడాది కాలంలోనే ఏకంగా 200 మందికి పైగా ఈ మహమ్మారి కోరల్లో చిక్కుకోగా.. 30 ప్రాణాలు విడిచారు. పచ్చని పొలాలతో ఏడాదిలో మూడు పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న గ్రామస్తులు అనూహ్యంగా కేన్సర్ బారిన పడడం ఏంటని ఆందోళన వ్యక్తం అవుతోంది. సుమారు 16,000 మంది ప్రజలు నివసించే ఈ గ్రామంలో కేన్సర్ విజృంభించడానికి కారణాలు ఏంటని సర్వత్రా చర్చ జరుగుతోంది.

ఎమ్మెల్యే విజ్ఞప్తితో వెలుగులోకి..బీజేపీ నేత, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి.. గత శుక్రవారం శాసనసభలో ఈ అంశం ప్రస్తావించడంతో వెలుగులోకి వచ్చింది. బలభద్రపురంలో కేన్సర్ వ్యాధి విజృంభిస్తుందని.. పరీక్షలు నిర్వహించి, బాధితులకు చికిత్స అందజేయాలని కోరారు. పదుల సంఖ్యలో ప్రజలు చనిపోతుంటే వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం తక్కువ లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ వేదికగా ఈ విషయాన్ని ప్రస్తావించడంతో తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు తెరలేపింది.

ఈ క్రమంలోనే బలభద్రపురంపై ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకై 31 వైద్య బృందాలను నియమించారు మంత్రి సత్యకుమార్. వారికి ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, కాకినాడ వైద్య కళాశాల, జీఎస్ఎల్ వైద్య కళాశాల నిపుణులు తగిన సహాయం అందిస్తారని స్పష్టం చేశారు. ప్రసుతం క్యాన్సర్ ఆందోళనకర స్థాయిలో లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. పింక్ రిబ్బన్ కార్యక్రమం ద్వారా



క్యాన్సర్ పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.వైద్య పరీక్షలు..ప్రభుత్వం ఆదేశాలతో వైద్య బృందాలు గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. 93 మంది సిబ్బంది 31 బృందాలుగా విడిపోయి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరించారు. కేన్సర్ అనుమానితులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో 38 మందికి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 29 మందికి సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు నిర్ధారణ అయింది. 9 మందికి ఇతర ఆరోగ్య సమస్యలున్నట్లు గుర్తించారు. వీరిలో ఎముకల సమస్యలతో ఇద్దరు.. గైనిక సమస్యలతో ఇద్దరు.. లివర్, కిడ్నీ సమస్యలు, తీవ్రమైన రక్తహీనతలతో ఒక్కొక్కరు బాధపడుతున్నట్లు తేలింది.

ఈ మేరకు బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు లేవని వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. అక్కడి జనాలకు సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తేల్చింది. రోగులకు సంబంధిత వైద్యులు మందులు పంపిణీ చేస్తున్నట్టు వివరించింది. మూడు నెలల తర్వాత మరోసారి పరీక్షలు నిర్వహించాలని వైద్యులు సూచించారు. అయితే రొమ్ము క్యాన్సర్ అనుమానిత లక్షణాలతో ఉన్న మహిళకు సంబంధించిన వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులైన ఏడుగురి నుంచి సేకరించిన నమూనాలపై రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నట్టు వైద్యులు చెప్పారు.మరోవైపు ప్రాథమిక పరిశోధనలు భూగర్భజల కాలుష్యం, వాయు కాలుష్యం కారణం గానే క్యాన్సర్ కేసుల పెరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బలభద్రపురం దగ్గరలో ఉన్న గ్రాసిమ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే కాలుష్య కారకాలు నీటి నాణ్య, గాలి స్వచ్ఛతను ప్రభావితం చేస్తున్నాయనే ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలోని 25 ప్రదేశాల నుంచి నీటి నమూనాలను సేకరించి పరీక్ష కోసం పంపినట్టు అధికారులు చెబుతున్నారు. రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు.అయితే బలభద్రపురంలో పర్యావరణ కాలుష్యం కారణంగా క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరిగాయని.. ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపించాలని 'ప్రజల కోసం శాస్త్రవేత్తల బృందం' ప్రతినిధులు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్యకు లేఖ రాశారు. గ్రామంలో క్యాన్సర్ తీవ్రతను గుర్తించేందుకు నిపుణుల బృందాన్ని పంపాలని.. పరిశీలన నిష్పాక్షికంగా, శాస్త్రీయంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో నమోదయ్యే సాధారణ కేసుల కంటే నాలుగు రెట్లు ఎక్కువగా గ్రామంలో కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. కానీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కలెక్టర్‌లు ప్రకటనలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని వాపోయారు.

**printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..**